

దేవరకొండలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రమార్

## బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలి

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

దేవరకొండ, నవంబర్ 19: బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామలా రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ అప్యాయంగా పలకరిస్తూ మహిళకు ప్రభుత్వం అందించే పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. దేవరకొండ మున్సిపాల్టీలో అన్నిరంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకే ఓటేయాలని ఆమె కోరారు. మూడో సారి కేసీఆర్ సీఎంగా కాగానే మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం పేరుతో రూ.3వేలు, రూ.400కే గ్యాస్ సిలెండర్ అందించనున్నట్లు శ్యామల తెలిపారు. తెల్లకార్డు వున్న 93 లక్షల కుటుంబాలకు రూ.5లక్షల బీమా వర్తింప చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను నాలుగోసారి ఎమ్మెల్యే చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వీరమోని అంజిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నీల రవికుమార్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, చేరిపల్లి జయలక్ష్మి, పొట్ట మధు, బాబా, మహిళలు తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

- ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల సత్యం

హాలియా, నవంబర్ 19: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు ప్రగతి బాట పట్టాయని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల సత్యం అన్నారు. ఆదివారం అనుముల మండల హజారిగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి నోముల భగత్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కుంటిగోర్ల పాపయ్య, షేక్ వాహాబ్, నడ్డి రవి, పెరుమల్ల వెంకటేశ్వర్లు, జానపాటి బాస్కర్,బాస్కర్‌రావు, కుంటిగోర్ల పిచ్చయ్య, కాంసాని శ్రీను, బుర్రి వెంకట్, పెరుమళ్ల రవి, గుంటుక మధుసూదన్‌రెడ్డి, బోల్లేపల్లి మట్టపల్లి, మహేశ్, ఏర్పుల నాగరాజు, శ్రీను, షేక్ కరీం, మొటమర్రి కోటయ్య, శేషయ్య, ఎర్రబోయిన గురువయ్య తదితరులున్నారు.

## 'సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి'

కట్టంగూర్, నవంబర్ 19 : నకిరేకల్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజా ఆశ్వీరాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట కార్యదర్శి గోలి శివ ప్రసన్నకుమార్ అన్నారం. కట్టంగూర్‌లో ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం పర్వేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుసు కోసం బీఆర్ఎస్వీ నాయకులు కృషి చేయాలన్నారు. రాజు, రఘుపతి, శంకర్, స్వామి, రవి, సత్యనారాయణ, సైదులు పాల్గొన్నారు.

# కాంగ్రెసోళ్ల మాయ మాటలు నమ్మొద్దు

- సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



కామేపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బిల్యానాయక్, ఎంపీపీ సునీతాజనార్దన్‌రావు

డిండి, నవంబర్ 19: ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మవద్దని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం కామేపల్లిలోని ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి మండలంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. మండలంలోని ఎర్రారం, జాల్‌తండా, గోనబోయినపల్లి, ప్రతాప్‌నగర్, బొగ్గులదోన, కాల్యతండా, జేత్యతండా, కామేపల్లి, గోనకోల్, పెద్ద తండా, బొల్లనపల్లి, భాక్యతండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, నర్సరీ, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు అయ్యాయని చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు.

### ఓటమి భయంతోనే భౌతిక దాడులు

బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల ప్రచారంలో వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో భౌతిక దాడులకు పాల్పడుతోందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని సూచించారు. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 50వేల మెజార్టీతో గెలుస్తుంని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి...

వివిధ పార్టీల నుంచి 70కుటుంబాలు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాధవరం దేవేందర్‌రావు, ఎంపీపీ మాధవరం సునీతాజనార్ధన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యానాయక్, నేనావత్ కిషన్‌నాయక్, వడిత్యా రమేష్‌నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్‌లు శ్రీనివాసరావు, నాగార్జున్‌రెడ్డి, నాయకులు రాఘవాచారి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతరావు, గుర్రంరాములు, జంగిరెడ్డి, ఉస్మానియా జేయేసి నాయకులు లింగం, గిరమోని శ్రీనివాసులు, కాశన్న, కలీం, సురేష్, పున్న లింగమయ్య, వెంకటయ్య, కోండల్‌రావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కామేపల్లిలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



ఎర్రారం గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న ప్రజలు





సింగరాజుపల్లి, భీమనపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## రవీంద్రకుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

గుడిపల్లి, నవంబర్ 19: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండలంలోని సింగరాజు పల్లి లో పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. భీమనపల్లి గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ ఎల్లూరి వల్లపురెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. రోళ్లకల్, కేశంనేనిపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గణపురం గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రచారాన్ని హోరెత్తించారు. పోల్కంపల్లిలో నిర్వహించిన ప్రచారంలో ఓటర్లను కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను నాయకులు వివరించారు. బీఆర్ఎస్ నాయకులు సామ జనార్ధన్‌రెడ్డి, ఏలేటి నర్సింహా, రాజు, దోసపాటి సాలయ్య, బొడ్డుపల్లి తిరుమలచారి, డాక్టర్ శ్రీనివాస్, కడారి సైదులుయాదవ్, దోసపాటి దోషాంతం తదితరులు పాల్గొన్నారు.





పోల్కంపల్లి, రోళ్లకల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి

మాల్, నవంబర్ 19: రాష్ట్రంలో, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలవాలని ఆ పార్టీ నాయకులు ఎండీ ఖాలీద్, యాసిన్ బాబా అ న్నారు. ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. 24గంటల విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని కోరారు. నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్వర్, అన్వర్ ఖాన్, ఫియాజ్, అజహర్, ఫిరోజ్, జాఫర్, రంజాన్, ఖాలిం, అజ్జు, నసిర్, అన్వర్‌తో పాటు మైనార్టీ నాయకులు ఉన్నారు.

### బీఆర్ఎస్‌లోకి చేరికలు..

దేవరకొండ : దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో8వ వార్డుకు చెందిన గందే అమరేష్‌తో పాటు 20కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే కోరారు. బీఆర్ఎస్ నాయకులు టీవీఎన్‌రెడ్డి, నేనావత్ కిషన్‌నాయక్, మూడావత్ వెంకటేశ్, ఏడుకొండలు ఉన్నారు.



చింతపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఖాలీద్,యాసిన్ బాబా